


నల్లగొండ బస్ స్టాండ్‌లో ఉద్రిక్తత.. ఆర్టీసీ కార్మికుడి ఆత్మహత్యాయత్నం

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శుక్రవారం | 24 ఏప్రిల్ , 2026 | పేజీలు : 07

# బడులకు బైబై... ఇంటికి జైజై..



## నేటి నుంచి విద్యార్థులకు వేసవి సెలవులు..

## సంతోషం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు..

## తిరిగి జూన్ 12న పున ప్రారంభం కానున్న పాఠశాలలు...



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ఠశాలలకు వేసవి సెలవుల సందడి మొదలైంది.ఏప్రిల్ నెల చివరి నాటికి వార్షిక పరీక్షలు పూర్తి చేసుకున్న విద్యార్థులు,పుస్తకాలకు విరామం ఇచ్చి,వినోదం కోసం సిద్ధమయ్యారు. హాస్టల్లో ఉంటూ చదివే విద్యార్థులకు వేసవి సెలవులు ప్రకటించడంతో సంతోషం వ్యక్తం చేస్తూ ఇంటి బాట పట్టారు. సుదీర్ఘ వేసవి సెలవుల తర్వాత పాఠశాలలు తిరిగి తెరుచుకునే వరకు విద్యార్థులకు ఇది ఆటవిడుపు సమయం ఆసన్నమైంది. నేటి నుంచి ప్రభుత్వ,ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలలన్నింటికీ జిల్లా విద్యాశాఖ వేసవి సెలవులు ప్రకటించింది.దీంతో విద్యార్థులు బడులకు టాటా జెప్పి ఇంటి బాట పట్టారు. తీవ్ర ఎండల నేపథ్యంలో ప్రభు త్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది.ఈసెలవులు ప్రభు త్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలలన్నింటికీ వర్తిస్తాయని విద్యాశాఖ స్పష్టం చేసింది. ప్రస్తుత విద్యా సంవత్సరం అధికారికంగా ముగియనుండగా, విద్యార్థులకు దీర్ఘకాలిక విరామం లభించనుంది. వేసవి సెలవుల అనంతరం జూన్ 12వ తేదీన పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతాయి. తల్లిదండ్రులు తమపిల్లలను ఎండలో ఎక్కువగా తిరగకుండా చూసుకోవాలని అదేవిధంగా వేసవి సెలవుల్లో బడి భవనాలపై నిఘా ఉంచాల్సిన బాధ్యత స్థానిక ప్రజలపై కూడా ఉందని పేర్కొంటున్నారు. మొత్తంగా విద్యార్థులు పరీక్షల ఒత్తిడి నుండి బయటపడి, వేసవి సెలవుల్లో కొత్త ఉత్తేజాన్ని పొంది, వచ్చే విద్యాసంవత్సరానికి సిద్ధమయ్యే సమయం.

**సెలవులలో విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలి**
**ప్రధాన ఉపాధ్యాయుడు టీ. రామలింగయ్య**

సెలవుల సమయంలో ఎండ తీవ్రత అధికంగా ఉంటుందని తల్లిదండ్రులు తమ పిల్లలను బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రధాన ఉపాధ్యాయుడు తెల్లమళ్ల రామలింగయ్య విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. వేసవి సెలవుల నేపథ్యంలో విద్యార్థులు ఈత కోసమని చెరువులు, బావులు, కాలువల వద్ద కు వెళ్లేందుకు ప్రయత్నిస్తారని అక్కడ ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని పిల్లలు ఎట్టి పరిస్థితుల్లో బయటకు వెళ్ళకుండా చూడాలన్నారు. ఈవేసవి సెలవుల్లో విద్యార్థులు కంప్యూటర్ కోర్సులు, పెయింటింగ్,డ్యాన్స్, సంగీతం వంటి కళలను అభ్యసించడంతో పాటు గ్రంథాలయాలకు వెళ్లి కథల పుస్తకాలు జ్ఞానాన్ని పెంచే పుస్తకాలను చదువుకోవాలని సూచించారు.

# దుశ్చర్లపై మేకల కాపర్ల దాడి

## తలకు తీవ్ర గాయాలు

## చికిత్స కోసం సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు

**ప్రజాపక్షం / మోతె :** జలసాధన సమితి అధ్యక్షులు దుచ్చర్ల సత్యనారాయణ పై మేకల కాపర్లు గురువారం దాడి చేశారు. ఈ దాడిలో ఆయన తలకు బలమైన గాయాలు కాగా ఆయన బంధువులు సూర్యాపేట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని రాఘవ పురం ఎక్స్ రోడ్డు సమీపంలో దుశ్చర్ల సత్యనారాయణకు వ్యవసాయ భూమి ఉంది. దీని పక్కన బయ్యా లింగయ్య, మేకల కృష్ణయ్య వ్యవసాయ భూములు కూడా ఉన్నాయి. లింగయ్య, కృష్ణయ్య లు మేకలు గొర్రెల లను తమ వ్యవసాయ భూమిలో మేపుకుంటుండగా కొన్ని మేకలు సత్యనారాయణ వ్యవసాయ భూమిలోకి పోవడంతో బయ్యా లింగయ్యను, కృష్ణయ్యను దుచ్చర్ల సత్యనారాయణ మధ్య గొడవ జరిగింది. ఈ క్రమంలో మాట మాట పెరిగి సత్యనారాయణ బయ్యా లింగయ్య ను కర్రతో మోదడంతో ఎడమ మోకాలి చిప్ప పగిలి పగిలిపోగా కృష్ణయ్య కు స్వల్ప గాయాలయ్యాయి. వీరిపై దుశ్చర్ల సత్యనారాయణ దాడి చేశారన్న విషయం బయ్యా లింగయ్య కుమారులైన గంగయ్య, మల్లయ్యలకు తెలియడంతో కోపోద్రికులైన వారు సత్యనారాయణపై కర్రలతో ప్రతి దాడి చేయగా ఆయన తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఇరువర్గాల వారు ఒకరిపై ఒకరు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసులు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.



# పవర్ ప్లాంట్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం

## చర్యలు తీసుకోవాలని బాధితురాలి వేడుకోలు




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** దామరచర్ల యాదాద్రి పవర్ పవర్ ప్లాంట్‌లో ఏఈ ఉద్యోగం ఇప్పిస్తానని వ్యక్తి మోసం చేయగా అతనిపై చర్యలు తీసుకోని న్యాయం చేయాలని పట్టణానికి చెందిన చక్రహరి వకులాదేవి కోరారు. గురువారం పట్టణంలోని బీసీ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ తాను పట్టణంలోని ఒక ఫైనాన్స్‌లో పనిచేస్తున్న సందర్భంలో పట్టణంలోని రాంనగర్ బంధానికి చెందిన మిడిసనమెట్ల రవి అనే వ్యక్తి తాను పట్టణంలో ఒక పత్రికలో విలేకరిగా పనిచేస్తున్నానని వైటీపీఎస్‌లో ఏఈ ఉద్యోగాలు ఇప్పిస్తానని బాధితురాలని నమ్మించి ఆమె కొడుకుకు ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి ఆమె నుంచి 2025 ఏప్రిల్‌లో రూ.4.75లక్షలు తీసుకున్నాడు. నాటి నుంచి ఉద్యోగం ఇప్పించకపోవడంతో నిలదీయగా నీకు దిక్కున్న చోట చెప్పుకోమని బెదిరింపులకు పాల్పడ్డాడని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. నాలా ఎంతో మంది బాధితు ల నుంచి రవి మోసాలకు పాల్పడ్డాడని, రవిపై పోలీసులు కేసు నమోదు చేసి తమకు న్యాయం చేయాలని కోరారు.

# కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/బీబీనగర్ :** బీబీనగర్ మండలంలోని చిన్నరావుపల్లి గ్రామంలో పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. బీబీనగర్ మండలంలోని చిన్నరావులపల్లి గ్రామంలో రైతులకు సౌకర్యవంతంగా ధాన్యం విక్రయించే అవకాశాన్ని కల్పిస్తూ ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు తమ పంటను మధ్యవర్తుల జోక్యం లేకుండా నేరుగా ప్రభుత్వానికి అమ్ముకునే విధంగా ఈ కేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, పొట్టోల శ్యామ్ గౌడ్, మెట్టు శ్రీనివాస్ రెడ్డి, గడ్డం బాలకృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు సత్తిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, స్థానిక సర్పంచ్ కొమిరె శ్రీకాంత్ పాల్గొన్నారు.





## పోషక విలువలున్న ఆహారాన్ని తీసుకోవాలి

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** ప్రతి ఒక్కరు పోషక విలువలున్న ఆహారాన్ని తీసుకోవాలని జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారి నర్సింహారావు అన్నారు. గురువారం పోషణ పక్షంలో భాగంగా పట్టణంలోని అంగన్‌వాడీ 2వ కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు అక్షరభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపివో లిఖిత, సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి, 2వ వార్డు కౌన్సిలర్ యారవలక్ష్మి శ్రీనివాస్, కోఆర్డినేటర్ రాజేష్, ఎఎన్ఎం సునిత, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## దాతల సహకారం అభినందనీయం



**ప్రజాపక్షం/కోదాడ:** క్రీడాభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని మండల విద్యాధికారి ఎం.డి సలీంషరీఫ్ అన్నారు. గురువారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదాన క్రీడా ప్రాంగణ వాలీబాల్ క్రీడాకారులకు ప్రభుత్వ అధ్యపకులు ఎస్‌కె నాగుల్ అందించిన మూడువేల రుపాయల విలువ గల వాలీబాల్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకుని మంచి క్రీడాకారులుగా ఎదగాల సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం డి.మార్కండేయ, జాతీయ వాలీబాల్ క్రీడాకారులు పంది కల్యాణ్, చిలుముల వెంకటేష్, చెరుకు అశోక్, మంది శ్రీనివాస్, ఏర్పుల శ్రావణ్, కిరణ్, పాముల భాస్కర్, కర్ల కాంతరావు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన మండల విద్యాధికారి

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని మండల విద్యాధికారి చత్రునాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంతో పాటు పరిధిలోని గడ్డిపల్లి, పొనుగోడు గ్రామాల్లోని పాఠశాలల్లోని మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. వంట ఏజెన్సీ వారు పరిశుభ్రత పాటించాలని సూచించారు. మండల కేంద్రంలో జరుగుతున్న జనగణన కార్యక్రమంలో పాల్గొని సూపర్‌వైజర్లకు, ఎనిమినేటర్స్ లకు తగు సూచనలు, సలహాలు అందజేశారు. జె.సాయిలు, నాగరాజు, శోభరాణి, సునీల రాణి, ఎపిస్‌వో గోపి, ట్రైనర్లు దయాకర్, ఆర్. రవీందర్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# కోర్టులలో మౌలిక వసతుల కల్పనకు కృషి

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హుజూర్‌నగర్ న్యాయస్థానంలో మౌళిక వసతుల కొరతతో పాటుగా సిబ్బంది కొరత కూడా ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందని ఆ సమస్యలను స్టేట్ బార్ కౌన్సిల్ మెంబర్ సాముల రామిరెడ్డి సహకారంతో పరిష్కరించడానికి కృషిచేస్తానని బార్ అసోసియేషన్ అధ్యక్షులు నారపరాజు శ్రీనివాసరావు తెలిపారు. గురువారం బార్ అసోసియేషన్ హాల్ నందు జరిగిన పదవి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. న్యాయ పీఠానికి న్యాయవాదులకు మధ్య సత్సంభందాలు కొనసాగించాలని అప్పుడే న్యాయస్థానాలలో అన్ని పనులు సజావుగా సాగుతాయని ఆయన అన్నారు. మొదటగా సీనియర్ న్యాయవాది కాల్వ శ్రీనివాసరావును ప్రొటీన్ స్పీకర్‌గా ఎన్నుకోవడంతో ఆయన బార్ అసోసియేషన్ కార్యవర్గం చేత పదవి ప్రమాణ స్వీకారం చేయించారు. ఎన్నికల అధికారులు ఎంఎస్ రాఘవరావు, వట్టికూటి అంజయ్యలు ఎన్నికలలో గెలిచిన కార్యవర్గానికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. అధ్యక్షులుగా నారపరాజు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా జక్కుల



వీరయ్య, ప్రధాన కార్యదర్శిగా ఆర్‌వి రమణారెడ్డి, సంయుక్త కార్యదర్శిగా కోలా రమాదేవి, గ్రంథాలయ కార్యదర్శిగా దూళిపాల శ్రీనివాసరావు, కోశాధికారిగా గొట్టె ప్రశాంత్, క్రీడల, సాంస్కృతిక కార్యదర్శిగా రామావత్ అడవి రాముడు, కార్యవర్గ సభ్యులుగా షేక్ మౌలాబీ, నరేష్, జక్కుల నవీన్, భూక్య నాగరాజు నాయక్, సతీష్, ల చేత ప్రోటెమ్ స్పీకర్ కాల్వ శ్రీనివాసరావు పదవి ప్రమాణ స్వీకారంచేయించారు. అనంతరం పెద్ద ఎత్తున న్యాయవాదులు, వివిధ రంగాలకు చెందిన పుర ప్రముఖులు నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎజిపిలు, పిపిలు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక మేళా కరపత్రం ఆవిష్కరణ



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** మండల పరిధిలోని వెలిదండ గ్రామంలో మన ఊరు బడిని ఉన్నత సౌకర్యాలతో తీర్చిదిద్దడంకోసం, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని పాఠశాల అభివృద్ధికి బాటలు వేయాలని పాఠశాల అభివృద్ధి కమిటి ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని మలిదశ ఉద్యమకారుల జెఎసి కార్యదర్శి మేకల నాగేశ్వరరావు, గ్రామ సర్పంచ్ చెనగాని సాంబయ్య లు కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల నూతన వసతుల కల్పన కోసం నిధుల సేకరణలో భాగంగా మే నెల 3వ తేదీన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంస్కృతిక మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం సాంస్కృతిక మేళా కరపత్రాన్ని వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆకునూరి మురళి (రిటైర్డ్ ఐఎఎస్), తమ్మారెడ్డి భరద్వాజ (సిని నిర్మాత),ఓయు ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఖాసీం, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, పోటు రంగారావు, వి.కోటేశ్వరరావు, గన్నా చంద్రశేఖర్ లు పాల్గొననున్నట్లు తెలిపారు. సాంస్కృతిక ప్రదర్శనలు విమలక్క అరోణోదయ ప్రజా గాయకులు, ఏపూరి సోమన్న ప్రజా వాగ్గేయకారులు, జయరాజ్, నిస్సార్, యశ్ పాల్, యోచన, నాగరాజు, కుంట శ్రీనివాస్ వంటి ప్రముఖ కళాకారులచే ప్రదర్శనలు ఉండనున్నాయన్నారు. కరపత్రం ఆవిష్కరణలో నర్సింహారావు, ఆదూరి కోటయ్య, చెనగాని వెంకన్న, గండు యల్లయ్య, ములకపల్లి నాగరాజు, కమల్లా శ్రీకాంత్, కామళ్ల వెంకటి, దుగ్గి చైతన్య, ఆదూరి శ్రీను పాల్గొన్నారు.

# 'తెర' 33వ వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/కోదాడ:** తెర సాంస్కృతిక కళామండలి 33వ వార్షికోత్సవ వేడుకలు ఈనెల 26న స్థానిక ప్రభుత్వ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వేముల వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం కోదాడ వార్షికోత్సవ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెర కళా పురస్కారాన్ని ప్రముఖ గాయకులు సినీ సంగీత దర్శకులు బీమ్స్ సిసిరోలియోకి, తెర సాహితి పురస్కారాన్ని ప్రముఖ గాయకుడు, రచయిత చింతల యాదగిరికి అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, సన్మాన కర్తగా సూర్యాపేట జిల్లా ఎస్పి కె.నర్సింహా, తెలగాణ సాహిత్య అకాడమి పూర్వ అధ్యక్షులు జులూరు గౌరిశంకర్, వేనేపల్లి చందర్‌రావుతో పాటు వార్షికోత్సవ వేడుకలకు ప్రముఖ సినీ హీరో జెమిని సురేష్, 'నాన్నెందుకో వెనుకబడ్డాడు' రచయిత, సినీదర్శకులు ప్రకాశ్‌నా



యుడు, ప్రముఖ జానపద గాయని సింగర్ శిరీష, భిక్షునాయక్, బొల్లెద్దు శ్రీపాల్, యాంకర్ సుజాశ్రీ, జూనియర సూపర్ సింగర్, నేపథ్య గాయని దామిని, పలువురు రంగస్థల కళాకారులు, నాట్యచార్యులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార సీతయ్య, భద్రారెడ్డి, షేక్ మీరా, పొలిశెట్టి బ్రహ్మం, పాలూరి సత్యనారాయణ, యాకుబ్, తిరూప్; పురుషోత్తం, కోలా శ్రీనివాసరావు, డ్యాన్స్ మాస్టర్ నాగేశ్వరరావు, సతీష్ పాల్గొన్నారు.

## మహిళలు స్వయంకృషితో ఎదగాలి

**ప్రజాపక్షం/కోదాడ:** మహిళలు స్వయం కృషితో ఎదగాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమవెంకటరత్నంబాబు, వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని గోల్డ్ షాపు బజారులో నూతనంగా ఏర్పాటు చేసిన జ్యోతి ప్రొఫెసనల్ బ్యూటీపార్లర్‌ను ఆమె ప్రారంభించి మాట్లాడారు. మహిళలు విద్యతో పాటు వ్యాపార రంగంలో అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ చలపాటి శివ, నిర్వాహకురాలు మీసాల జ్యోతి, కొక్కు లక్ష్మి నారాయణ,



నెమ్మాది దేవమణి, చింత కెజ్జమ్మ, శాంతివర్ధన్, జెమ్స్ పాల్గొన్నారు.



## కాళేశ్వరం ప్రాజెక్టు మీద ఘోష్ కమిషన్ విషం కక్కింది

**ప్రజాపక్షం/నడిగూడెం:** కాళేశ్వరం ప్రాజెక్టు మీద ఘోష్ కమిషన్ విషం కక్కిందని, హైకోర్టు ఇచ్చిన తీర్పుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కంగుతిన్నాడని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. గురువారం నడిగూడెం మండల కేంద్రంలో బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తలతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. గోష్ క మిషన్ కెసిఆర్ కుటుంబాన్ని టార్గెట్ చేసిందని, గోష్ కమిషన్ అంతా తప్పుడు నివేదికలు తయారుచేసిందని, హైకోర్టు ఇచ్చిన తీర్పుతో కాంగ్రెస్ నాయకులు ఖంగుతిన్నారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా లబ్ధిపొందిన ప్రజలు కెసిఆర్‌కు జైజైలు కొట్టారని అన్నారు. బిఆర్‌ఎస్ పార్టీ ఎప్పుడు ఓపికతో ఉంటుందని,చట్టాన్ని ఎప్పుడు గౌరవిస్తుందని అన్నారు. ఆర్టీసీ కార్మికుల సమ్మె డిమాండ్లను ప్రభుత్వం ఆమోదింపజేయాలన్నారు. బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పునర్వసు నక్షత్రపూజలు



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** నేరేడుచర్ల పట్టణంలోని శ్రీకోదండరామాలయంలో శ్రీరాముడి జన్మనక్షత్రం పునర్వసు నక్షత్రం సందర్భంగా గురువారం వేద పండితులు అమంచి ఉపేంద్రశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వేక్సనపూజ, ఆవు పాలు, ఆవు నేయి, ఆవు పెరుగు, తెనే, వివిధ రకాల పండ్ల రసాలతో అభిషేకాలు చేసి, స్వామివారికి నీరాజనం, మంత్ర పుష్పం, పుష్పార్చన తదితర పూజ కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ పూజ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, పులిజాల వెంకటరమణరావు, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, తాటికొండ వెంకటరెడ్డి, ఉప్పల కృపాకర్, తాటికొండ సత్యనారాయణరెడ్డి, జెట్టి వెంకన్న, మాశెట్టి సైదయ్య, కొప్పు లక్ష్మి నారాయణ, పొనుగోటి జంగారావు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడికి సన్మానం

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ వేడుక గురువారం హుజూర్‌నగర్ కోర్టు ప్రాంగణంలో జరిగింది. బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన నారపరాజు శ్రీనివాస్, వైస్ చైర్మన్ జక్కుల వీరయ్య, దూళిపాళ శ్రీనివాస్ లను ఐఎన్‌టియుసి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్య, బ్లాక్ ఐఎన్‌టియుసి అధ్యక్షులు చిట్యాల అమరనాథ్‌రెడ్డి, ఐఎన్‌టియుసి మేళ్లచెరువు అధ్యక్షులు ముక్కంటి లు శాలువాలు, పూలమాలలతో సన్మానించి నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు నారపరాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో గెలిపించిన న్యాయవాద మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. బార్ అసోసియేషన్ అభివృద్ధికి తాను కట్టుబడి ఉంటానన్నారు. ముఖ్యంగా న్యాయవాదుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, కోర్టు ప్రాంగణంలో మౌళిక వసతులు కల్పిస్తానని, జూనియర్ న్యాయవాదులకు తోడ్పాటు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పుల్లయ్య, చీకూరి గోవిందరావు, వెలిశెట్టి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.





## అనాధ ఆశ్రమంలో అన్నదానం

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** అన్ని దానాల కన్న అన్నదానం చాల గొప్పదని, అలాంటి సేవా కార్యక్రమాలు చేయడం నాకు సంతోషంగా ఉందని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కీసరి నాగయ్యముదిరాజ్ అన్నారు. గురువారం నాగయ్య వివాహ మహోత్సవం సందర్భంగా కోదాడలోని శనగాల రాధకృష్ణ ఆనాధశ్రమంలో పేదలకు, వృద్దులకు అన్నదానం చేశారు. ప్రతి ఒక్కరు సేవా గుణాన్ని అలవర్చుకోవాలని, పేదలకు, అనాథలకు సహాయపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మస్తాన్, ఆనాధశ్రమ నిర్వాహకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమ్మెకు ధర్మ సమాజ్ పార్టీ సంపూర్ణ మద్దతు

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన సమ్మెకు ధర్మ సమాజ్ పార్టీ పూర్తిగా మద్దతు ఇస్తుందని, కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ధర్మసమాజ్ పార్టీ హుజూర్‌నగర్ నియోజక వర్గ ఇన్‌ఛార్జి ఆవిరెండ్ల నాగేంద్రబాబు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు ఎన్నో సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వాలు మారిన పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## రెగ్యులర్ ఎంపిఓను నియమించండి

**ప్రజాపక్షం/చండూరు:** చండూరు మండల పరిషత్ కార్యాలయానికి పూర్తిస్థాయిలో ఉన్న రెగ్యూలర్ ఎంపిఓ అందుబాటులో ఉండే విధంగా చూడాలని సిపిఐ చండూరు మండల కార్యదర్శి నల్పరాజు సతీష్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. ఇన్‌చార్జీ ఎంపిఓ తో అభివృద్ధి కుంటపడుతుందని అన్నారు. చండూరు మండల పరిషత్ కార్యాలయానికి వెంటనే రెగ్యూలర్ ఎంపిఓను కేటాయించాలని సంబంధిత ఉన్నతాధికారులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఆర్థిక చేయూత



**ప్రజాపక్షం/డిండి;** గురువారం గోనకొల్ గ్రామంలో మృతి చెందిన గోరేటి రామస్వామి, ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మండారి పురుషోత్తం కుటుంబాలకు గురువారం గ్రామ సర్పంచ్ కొసిరెడ్డి రాజేందర్‌రెడ్డి పరామర్శించి, ఆపదలో ఉన్న మృతుల కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి రూ. 5వేల చొప్పున రెండు కుటుంబాలకు రూ. 10వేలు ఆర్థిక సహకారాన్ని అందించారు. కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు నూనె ప్రసన్న కుమార్, కాంపల్లి ఏసోబు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. నాగేశ్వర్‌రావు తెలిపారు. విద్యా సంవత్సరం చివరి రోజు అయిన గురువారం నాడు వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రొగ్రెస్ కార్డులను అందజేసి, ప్రతిభ చాటిన విద్యార్థులను ఆయన అభినందించారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల అనంతారం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ, తల్లిదండ్రుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాధికారి కే. సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాల్సిన అవసరం తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, ప్రజా ప్రతినిధులకు ఎంతైన ఉందని ఆయన అన్నారు. పాఠశాల సమస్యలపై తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయురాలు విన్నవించగా సమస్యల పరిష్కారానికి హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం పాఠశాల చివరి రోజు కావడంతో విద్యార్థులకు ప్రొగ్రెస్ కార్డులను అందజేయడం జరిగింది. అనంతరం పాఠశాల ప్రగతికి కృషి చేసిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఈకార్యక్రమంలో మండల విద్యాధికారి మన్నె అగ్గిరాములు, ప్రధానోపాధ్యాయురాలు రజనీకుమారి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పునర్వసు, శ్వేతారెడ్డి, సిఆర్‌పి బసవలింగం, ఉపాధ్యాయులు వేణు, సుధాకర్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వైభవంగా లక్ష మల్లెల పుష్పార్చన



**ప్రజాపక్షం/నడిగూడెం:** మండల కేంద్రంలోని శ్రీషిర్డిసాయిబాబా మందిరంలో గురువారం లక్ష మల్లెలతో పుష్పార్చన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం పంచామృతాలతో బాబా వారికి అభిషేకం నిర్వహించారు. అనంతరం లక్ష మల్లె పూలతో బాబా వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నారాయణపురం గ్రామానికి చెందిన కాపర్తి వెంకటేశ్వర్లు లక్ష్మి దంపతులు లక్షమల్లె పుష్పార్చన కార్యక్రమానికి దాతృత్వం చాటుకున్నారు. సిరిపురం సర్పంచ్ వెంబటి రామారావు మణి మందిర పూజారి రాజశేఖర్ శర్మ సాయిసేవాసమితి అధ్యక్ష, కార్యదర్శులు రేపాల పురుషోత్తం, ఎంవి రామారావు, మహేష్, అప్పారావు, మోహన్‌రావు, సూర్యప్రకాశ్‌రావు, దయాకర్, చిల్లంచర్ల సత్యనారాయణ, దివ్వెల శ్రీనివాస్, బోనగిరి ఉపేందర్, కృష్ణమూర్తి, మహిళ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇటీవల భగవద్గీత కంఠస్థ పోటీల్లో బంగారు పతకం సాధించిన వందనపు శృతి చంద్రమోహన్ కమిటి సభ్యులు ఘనంగా సన్మానించారు.

## బాణోతు వేణు అనారోగ్యంతో మృతి



**ప్రజాపక్షం/అనంతగిరి:** గోల్‌తండా కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు, ఎంపిటిసిగా కుటుంబ సభ్యులను గెలిపించుకుని, ప్రస్తుత సర్పంచ్‌గా, మంచినాయకుడిగా గుర్తింపు పొందిన నాయకుడు బాణోతు వేణు అని ఆయన అనారోగ్యంతో మన అందరిని విడిచి వెల్లిపోయారని, ఇలాంటి మంచి నాయకుడు మన మద్యలేకపోవడం చాల బాధకరంగా ఉందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం అనారోగ్యంతో మృతిచెందిన వేణు మృతదేహనికి పార్టీ జెండా కప్పి, పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండపల్లి వాసు, బుర్రా పుల్లారెడ్డి, చుండూరు వెంకటేశ్వర్లు, భూక్య నారాయణ, ముత్తినేని కోటేశ్వరరావు, కుమ్మరి గురవయ్య, నెల్లూరి వినయ్, నాగులమీరా, కిరణ్‌రెడ్డి, ముస్కు మధుసూదన్ రెడ్డి,సైదులు, బాబురావు పాల్గొన్నారు.

## దేవాలయాల్లో అడిషనల్ కలెక్టర్ పూజలు



**ప్రజాపక్షం/అర్వపల్లి :** మండల కేంద్రంలోని అర్వపల్లి శ్రీ యోగానంద లక్ష్మి నృసింహ స్వామి దేవాలయాన్ని, తిమ్మాపురం సమీపంలోని శ్రీ అఖండ జ్యోతి స్వరూప సూర్య దేవాలయాన్ని గురువారం సూర్యాపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) ఆర్. సీతారామారావు కుటంబ సమేతంగా సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్వపల్లి నృసింహ స్వామి దేవాలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను గురించి దేవాలయ చైర్మన్ అనిరెడ్డి రాజేందర్ రెడ్డిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముందుగా ఆయనకు రెవెన్యూ యంత్రాంగం, ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. పూజల అనంతరం వేదాశీర్వచనం, తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీకాంత్, సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్, ఆర్ఐలు రామరాజు జలేందర్ రావు, పాటి వెంకట్‌రెడ్డి, జిపిఓ అజయ్ పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం...




**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయం సమీపంలో గురువారం ఎండలు విపరీతంగా ఉండడంతో ప్రజల దాహార్తిని తీర్చేందుకు మానవతా దృక్పదంతో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆలేరు ఎంఎల్‌ఏ బీర్ల అయిలయ్య ఆదేశానుసారం ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసారపు యాదగిరిగౌడ్ చలివేంద్రాన్ని కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌లు దేవన బోయిన ఐలయ్య, తాండ్ర నారాయణస్వామి, ప్రకాష్, నాగిరెడ్డి, జిల్లా నాయకులు రాంరెడ్డి, నాయకులు బిక్షం, వెంకన్న, దశరథ, ప్రకాష్, పరశురాములు, సాయిప్రసాద్, ఉప్పలయ్య, రవికుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## హామీలను వెంటనే నెరవేర్చాలి

**ప్రజాపక్షం/కోదాడ:** ఆర్టీసీ కార్మికులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ డిమాండ్ చేశారు. కోదాడ ఆర్టీసీ డిపోలో రెండోరోజు కార్మికులు చేస్తున్న సమ్మెలో బాగంగా డిపో గేట్ నిర్వహిస్తున్న ధర్నాకు బిఆర్ఎస్ పార్టీ పక్షాన మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా సమ్మెను బలహీనపర్చేందుకు అనుభవంలేని డ్రైవర్లను నియమించడం ద్వారా ప్రజల ప్రాణాలను ప్రమాదంలో పడేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎస్‌కె నయీం, సీనియర్ నాయకులు కుక్కడపు బాబు, సుంకర అజయ్‌కుమార్, తొగరు రమేష్, చలిగంటి వెంకట్, సంపెట ఉపేందర్‌గౌడ్, పిట్టల భాగ్యమ్మ, కాసానిమల్లయ్యగౌడ్ పాల్గొన్నారు.

## తెలంగాణ జాగృతి వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/దేవరకొండ;** ఈనెల 25న తెలంగాణ జాగృతి కొత్త రాజకీయ శక్తిగా ఆవిర్భావం చెందనున్న నేపథ్యంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు గురువారం దేవరకొండ పట్టణంలోని స్థానిక రహదారి బంగ్లాలో ఈనెల 25వ తేదిన మేడ్చల్‌లో నిర్వహించే ఆవిర్భావ సభకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను జాగృతి రాష్ట్ర కార్యదర్శి డా. మన అశోక్ యాదవ్, శ్రీకాంత్, మల్లయ్యలు ఆవిష్కరించారు. బహిరంగ సభకు నియోజకవర్గంలోని ప్రతి మండల కేంద్రం నుండి ప్రజలకు బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని, భారీ సంఖ్యలో బహిరంగ సభకు తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు రజినికాంత్, నిరంజన్, రామదాసు, నిరంజన్, గోపాల్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక రీచ్ ప్రారంభం



**ప్రజాపక్షం/డిండి;** నల్గొండ జిల్లా డిండి మండలంలోని వావిలికోల్ గ్రామంలో ఇసుక రీచ్‌ను గురువారం అసిస్టెంట్ డైరెక్టర్ మైనింగ్ నల్గొండ, డిండి ఎస్ఐలతో కలిసి తహశీల్దార్ శ్రీనివాస్‌గౌడ్ ప్రారంభించారు. డిండి మండలంలోని ఇందిరమ్మ ఇండ్లు, వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ నిర్మాణాలు చేపట్టుటకు తెలంగాణ ప్రభుత్వం మన ఇసుక వాహనం పోర్టల్ ద్వారా ఇసుకను సులభంగా బుక్ చేసుకునే అవకాశం కల్పించింది. మండల ప్రజలందరూ వినియోగించుకోవాలని ఇందిరమ్మ ఇండ్లు, ప్రభుత్వ పరమైన నిర్మాణాలు, ప్రైవేట్ నిర్మాణాలు ఇసుక బుక్ చేసుకునే వారి గ్రామాల దూరాన్ని బట్టి అమౌంట్‌ను ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందని మండల ప్రజలు వినియోగించుకోవాలని తహశీల్దార్ తెలిపారు.

## మట్టి కుండలో నీరు మేలు



**ప్రజాపక్షం/నాంపల్లి:** సర్పంచ్ నక్క చంద్రశేఖర్ మాట్లాడుతూ మట్టి కుండలో నిల్వ చేసిన నీరు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. సహజ సిద్ధంగా చల్లబడిన ఈ నీరు శరీరానికి ఉపశమనం కలిగించడమే కాకుండా అలసటను త్వరగా తగ్గిస్తుందని అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ సెంటర్‌లో బుధవారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సర్పంచ్ ప్రారంభించారు.

## వడదెబ్బతో ఉపాధి కూలీ మృతి



**ప్రజాపక్షం/అర్వపల్లి :** వడదెబ్బతో ఉపాధి హామీ పథకం కూలీ మృతి చెందిన సంఘటన మండలంలోని తిమ్మాపురం గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. మృతుని కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు రామచంద్రయ్య (64) గత వారం గ్రామం లో ఉపాధి హామీ పనులకు హాజరు కాగా వడదెబ్బ తగిలిందని, గ్రామంలో ఆర్ఎంపి సూచన మేరకు వైద్య చికిత్స పొందుతూ విశ్రాంతి తీసుకుంటుండగా గురువారం మధ్యాహ్నం మృతి చెందాడు. మృతునికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు.

## హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

**ప్రజాపక్షం/డిండి;** ప్రజా ప్రయోజనాలు పక్కనపెట్టి కమిషన్ పేరుతో రాజకీయ పబ్బం గడుపుకోవాలనుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి హై కోర్టు ఇచ్చిన తీర్పు చెంపపెట్టు అని బిఆర్ఎస్ డిండి మండల పార్టీ అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. మాజీ సిఎం కేసీఆర్ మీద నిందలు మోపుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను, ప్రయోజనాలను గాలికి వదిలేసి కాలయాపన చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇక నుంచైనా బుద్ధిగా వ్యవహరించాలని అన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బిల్యానాయక్, ఎర్రగుంటపల్లి సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి, డిండి పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్, జైపాల్, యూత్ అధ్యక్షులు రషీద్, వార్డు సభ్యులు సురేష్, భాస్కర్, నాయకులు నాగార్జున్, హరిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణం కాంగ్రెస్ ఘనత



**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** రాష్ట్రంలో ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టదేనని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. గురువారం మండలంలోని లక్ష్మీదేవికాల్వ గ్రామంలో చింత ధనమ్మ మరియు శివకోటి వేణు ఇందిరమ్మ ఇండ్లను ఎమ్మెల్యే ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇండ్లు కట్టిచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టిదేనని అన్నారు. ఎమ్మెల్యే గృహ ప్రవేశానికి రావడంతో లబ్దిదారులు సంతోషం వ్యక్తం చేశారు. లబ్దిదారులకు ఎమ్మెల్యే కానుకగా నిండు బట్టలు అందజేశారు. లబ్దిదారులు ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ దేవికాల్వ గ్రామ పాలకవర్గం, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల సాధన జనసమితితోనే సాధ్యం

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల సాధన తెలంగాణ జనసమితితోనే సాధ్యమని విద్యార్థి జనసమితి జిల్లా అధ్యక్షుడు బొమ్మగాని వినయ్ గౌడ్ అన్నారు. మే 12న హైదరాబాద్‌లో జరిగే తెలంగాణ జన సమితి రాష్ట్ర 4వ ప్లీనరిని విజయవంతం చేయాలని కోరుతూ ప్రచారంలో భాగంగా గురువారం పట్టణంలోని మెడికల్ కళాశాల వద్ద పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి జన సమితి నాయకులు వరుణ్, దినేష్, హర్షవర్ధన్, ప్రణీత్, సంతోష్, నరసింహ పాల్గొన్నారు.



## కురుమల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** కురుమల సామాజిక, ఆర్థికాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. గురువారం యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో కురుమ సంఘం నూతన భవన నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కురుమ సంఘం భవనం నిర్మించుకోవడం వల్ల ఆ సామాజిక వర్గానికి ఒక స్థిరమైన వేదిక లభిస్తుందని, ఇది సామాజిక మరియు సాంస్కృతిక కార్యక్రమాలకు నిలయంగా మారుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. సమాజ ఐక్యతను చాటడంలో ఇలాంటి భవనాలు కీలక పాత్ర పోషిస్తాయని, భవిష్యత్తులో ఈ వేదిక గ్రామ ప్రజలందరికీ సౌకర్యవంతంగా మారుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజాపక్షాన ఉంటూ అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కానుగు బాలరాజు, కురుమ సంఘం నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## డిమాండ్ ఉన్న ఎగుమతుల పంట సాగు చేస్తే అధిక లాభాలు



**భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి : డిమాండ్ ఉన్న ఎగుమతుల పంట సాగు చేస్తే రైతులకు అధిక లాభాలు వస్తాయని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సూచించారు. పోచంపల్లి పిఎసిఎస్ ఆధ్వర్యంలో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. వరి ధాన్యం సేకరణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు పెట్టవద్దని ప్రతి గింజా ప్రభుత్వం విక్రయి స్తుందని రైతులు దళారుల నమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల వద్దనే విక్రయించాలని కోరారు. వరి ధాన్యం పొలం నుండి మార్కెట్‌కు తరలించి రైతుల ఖాతాలో డబ్బులు జమ అయ్యేంతవరకు ఉన్న ప్రక్రియలో అధికారులు సరిగ్గా పని చేస్తే రైతులకు మేలు చేసినట్లేనని అన్నారు. జిల్లావ్యాప్తంగా 6.50 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సేకరణ అంచనా వేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ కొయ్యడ రజని శ్రీనివాస్ గౌడ్, డిసిసి ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవరెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మర్రి నరసింహారెడ్డి పాల్గొన్నారు.

## హైకోర్టు తీర్పు రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి చెంపపెట్టు



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** కాళేశ్వరం ప్రాజెక్టుపై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన రిపోర్టు చెల్లదని హైకోర్టు ఇచ్చిన తీర్పు రేవంత్రెడ్డి ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. పీసీ ఘోష్ నివేదికపై హైకోర్టు తీర్పు నేపథ్యంలో గురువారం భువనగిరిలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగమైన వంద కాంపోనెంట్లలో రెండు పిల్లర్లు కుంగితే రూ.లక్ష కోట్లు కొట్టుక పోయాయంటూ కాంగ్రెస్ చేసిన గోబెల్స్ ప్రచారం హైకోర్టు తీర్పుతో బట్టబయలైందని ఆయన మండిపడ్డారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పెంట నరసింహ, మాజీ ఎంపీపీ కేశవపట్నం రమేష్, మాజీ జెడ్పిటిసి బీరు మల్లయ్య, జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## తేమ శాతం లేకుండా ధాన్యాన్ని తీసుకురావాలి



**ప్రజాపక్షం/అర్వపల్లి :** రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని వచ్చేటప్పుడు తేమ శాతం లేకుండా తీసుకురావాలని ఆర్‌డిఓ వేణుమాధవ్ అన్నారు. గురువారం మండలంలోని పర్సాయిపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ఆయన మాట్లాడారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు గన్ని బ్యాగులు, తేమ శాతం కొలిచే మిషన్, తాగునీటి సదుపాయం వంటి ఏర్పాట్లు తప్పనిసరిగా కల్పించాలన్నారు. అకాల వర్షం ఏర్పడినప్పుడు ధాన్యం తడవకుండా టార్పలిన్‌లను సిద్ధంగా ఉంచాలని సూచించారు. రాత్రివేళల్లో ధాన్యంపై కవర్లు కప్పి రక్షించుకోవాలన్నారు. అనంతరం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో సాదా బైనామా దరఖాస్తులను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఆయన వెంట మండల తహశీల్దార్ బి. శ్రీకాంత్, ఆర్ఐ జలంధర వెంకటరెడ్డి, వివిధ గ్రామాలకు చెందిన జిపిఓలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## పోషణ పక్వాడ దివాస్



**ప్రజాపక్షం/రామన్నపేట :** పిల్లలకు నాణ్యమైన పోషకాహారం అందిస్తేనే శక్తివంతంగా స్త్రీలు, బాలింతలు, పిల్లలు అంగన్వాడీ కేంద్రాల్లో అందించే పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని మునిపంపుల గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం అన్నారు. మునిపంపుల అంగన్వాడి సెక్టార్ పరిధిలో పోషణ పక్వాడ దివాస్ సందర్భంగా పిల్లలు, గర్భిణీలు బాలింతలకు ఐసిడిఎస్, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్, పంచాయతీ కార్యదర్శి రచ్చ వేణు, గ్రామ ఉపసర్పంచ్ తాళ్ల క్రాంతి కుమార్, అంగన్వాడీ టీచర్లు బద్రుని సాబేగం, బాదె మంజుల, యాదాసు శోభ, ఏలూరు అనిత, ఆశా వర్కర్లు మామిండ్ల లక్ష్మి, గాదె అలివేలు, ఏఎన్ఎం కార్యకర్తలు పాల్గొన్నారు.



## పోలీసుల ఆధీనంలో సూర్యాపేట బస్టాండ్

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** సూర్యాపేట పట్టణంలోని కొత్తబస్టాండ్ ఆర్‌టిసి డిపో ఎదుట ఆర్‌టిసి కార్మికులు చేపట్టిన సమ్మె ఉద్రిక్తతకు దారితీసింది. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు బస్టాండ్‌ను పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఎస్ఐలు సాయిరాం, శివతేజ, ఐలయ్య, వెంకన్న నేతృత్వంలో భారీగా పోలీసు బలగాలను మోహరించారు. సమ్మె నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు నిరంతరం పహారా కాస్తున్నారు. ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా బస్టాండ్ ఆవరణలో పోలీసుల కదలికలు పెరగడంతో వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ప్రయాణికులు ఇబ్బందులకు గురికాకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఎక్కడికక్కడ బందోబస్తును కఠినతరం చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సిబ్బంది నిఘా పెంచారు. కార్మికుల ఆందోళనల మధ్య పరిస్థితి ఉద్రిక్తంగానే కొనసాగుతోంది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముమ్మరంగా చర్యలు చేపట్టారు.

## దాతల సహకారం ప్రగతికి సోపానం



**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** దాతల సహకారం పాఠశాల ప్రగతికి సోపానమని గ్రామ సర్పంచ్ వల్లపట్ల సైదమ్మ లింగయ్య అన్నారు. మండలంలోని దోసపాడు యూపిఎస్ పాఠశాల ఆవరణలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. దాతలు అందిస్తున్న సహకారం ఎంతో అభినందనీయమన్నారు. పాఠశాల గోడలపై తెలంగాణ రాష్ట్ర చిహ్నాలైన పాలపిట్ట, జమ్మి చెట్టు, జింక, తంగేడు చెట్టు బొమ్మలను వేయించడానికి సర్పంచ్ తనవంతుగా రూ.6వేల నగదును ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. పాఠశాల పనిదినాల్లో చివరి రోజు కావడంతో ఉపసర్పంచ్ వరికుప్పల రాము విద్యార్థులకు చికెన్ విందు భోజనాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం సర్పంచ్ చేతుల మీదుగా విద్యార్థులకు వార్షిక ఫలితాల ప్రోగ్రెస్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మామిడి వెంకన్న, గ్రామ పంచాయితీ కార్యదర్శి జానీవర్మ పాల్గొన్నారు.

## మే 5 నుండి జనగణన ప్రారంభం

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** జనగణన 2027 కార్యక్రమంలో భాగంగా మొదటి దశ అయిన గృహ లెక్కింపు, గృహ పరిస్థితుల లెక్కింపు 2026, మే 05 నుండి 2026, జూన్ 6 వరకు జరుగుతుందని జిల్లా కలెక్టర్, జిల్లా ప్రధాన జనగణన అధికారి తేజస్ నందలాల్ పవార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఆన్‌లైన్‌లో స్వయంగా నమోదు చేసుకునేందుకు స్వీయ లెక్కింపు సదుపాయం https://se.census.gov.in వెబ్‌పోర్టల్ ద్వారా 26.04.2026 నుండి 10.05.2026 వరకు అందుబాటులో ఉంచబడుతుందని వివరించారు. మొబైల్‌ఫోన్, కంప్యూటర్ లేదా ఇంటర్నెట్ సౌకర్యం ఉన్న ఏ పరికరం ద్వారానైనా నమోదు చేసుకోవచ్చన్నారు. నమోదు పూర్తయిన తర్వాత ఒక యూనిక్ కోడ్ పొందుతారని, దీనిని ఇంటికి వచ్చే గణాంకాల అధికారి చూపిస్తే సరిపోతుందన్నారు. స్వీయ లెక్కింపులో పాల్గొనడం ద్వారా గణన ప్రక్రియను వేగవంతం చేయడంలో సహకరించిన వారవుతారన్నారు. జిల్లాలోని ప్రజలు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## 215 హెచ్‌పివి టీకాలు

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** మండల వ్యాప్తంగా నేటి వరకు 215 మంది బాలికలకు హెచ్‌పివి టీకాలు అందించినట్లు మండల వైద్యాధికారి రాజేష్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన హెచ్‌పివి వ్యాక్సినేషన్ క్యాంప్‌లో మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన 101 మంది విద్యార్థినిలు టీకా పొందారు. దోసపహాడ్ బిసి వెల్ఫేర్ స్కూల్‌లో 28, మోడల్ స్కూల్ అనాజిపురంలో 17, కెజిబివిలో 15 మందితోపాటు మొత్తం 9 పాఠశాలలకు చెందిన విద్యార్థునిలకు టీకాలు వేశామన్నారు.

## ప్రభుత్వం చర్చలు జరిపి కార్మికులతో సమ్మె విరమింపచేయాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసి ఉద్యోగులతో చర్చలు జరిపి వారి సమస్యలను పరిష్క రించి సమ్మెను విరమింప చేయాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు. గురువారం ఆయన స్తానికంగా మాట్లాడుతూ తమ సమస్యలను పరి ష్కరించాలని ఆర్టీసీ కార్మికులు గత రెండు రోజులుగా సమ్మె చేపట్టినా రాష్ట్ర ప్రభుత్వం అలసత్వం వహించడం సరికాదన్నారు. కార్మికులను చర్చలకు పిలిచి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు ఆర్టీసీ సమ్మె వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వరంగల్ జిల్లా నర్సంపేట డిపోలో ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ ఒంటిమీద పెట్రోల్ పోసుకోని ఆత్మహత్యకు ప్రయ త్నించడం బాధాకరమన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌లు వెంటనే ఆర్టీసీ జేఏసీ ఉద్యోగులతో సమావేశం ఏర్పాటు చేసి వారి డిమాండ్ల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు.

## కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రాష్ట్రంలో ఆర్టీసి కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్య క్షుడు పోగుల సైదులుగౌడ్ గురువారం అన్నారు. నిత్యం ప్రజలకు సేవలు అందిస్తూ ప్రభుత్వానికి ఆదా యాన్ని సమకూర్చే ఆర్టీసీ కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం దురదృష్టకరమని అన్నారు. ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే కార్మికులు సమ్మె బాట పట్టిన కారణంతో ప్రభుత్వం అనుభవం లేని ప్రైవేట్ డ్రైవర్లను పెట్టి బస్సులను నడిపిం చడం సిగ్గుచేటని అన్నారు. బస్సు ప్రమాదానికి మంత్రి తోపాటు ముఖ్యమంత్రి బాధ్యత వహించాలన్నారు.

## జిల్లా కుమ్మరి సంఘం కార్యవర్గ సభ్యుడిగా బాలకృష్ణ



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** నల్లగొండ జిల్లా కుమ్మరి సంఘం కార్యవర్గ సభ్యునిగా కుందనపల్లి బాలకృష్ణ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గురువారం ఆయనను సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏడుకొండలు వెంక టేశం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బాల కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలోని 33 జిల్లాలో కమిటీలు కలిగిన ఏకైక సంఘం టీఆర్‌కేఎస్ అని అన్నారు. తన నియామకం పట్ల కృషి చేసిన ప్రతి కుమ్మరి వ్యక్తికి కృత జ్ఞతలు తెలిపారు. కుమ్మరి సంఘానికి సేవ చేస్తానని ఆయన తెలిపారు. వేసవికాలంలో మట్టి కుండలను వాడాలని, ప్లాస్టిక్‌ను నిషేదించి మట్టి పాత్రలను వాడా లని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ రాధారపు భిక్షపతి, కోకన్వీర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## గర్భిణీలకు శ్రీమంతం

**ప్రజాపక్షం/అర్వపల్లి** : పోషణ్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని కోడూరు గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వల్లపు అవిలమ్మ, ఉపసర్పంచ్ గంట మౌనిక, జయసుధ, అంగన్‌వాడీ టీచర్ సునిత, ఆశా కార్యకర్త నాగమ్మ, వీరమ్మ పాల్గొన్నారు.



# అనారోగ్యంతో కాంగ్రెస్ నాయకుడు మృతి



**ప్రజాపక్షం/చివ్వెంల :** మండలంలోని గుంజలూరు గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, కాంగ్రెస్ నాయకులు దేవరం శ్రీనివాస్ రెడ్డి (55) గురువారం మృతి చెందారు. గత కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ లోబిపితో తుది శ్వాస విడిచారు. ఆయన మృతి చెందిన విషయం తెలుసుకున్న సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ఆయన పార్థీవ దేహంపై పార్టీ జెండా కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావత్ వీరన్న నాయక్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ కరుణాకర్ రెడ్డి, నూతనకల్ మండల మాజీ జడ్‌పి టిసి కందాల దామోదర్ రెడ్డితోపాటు పలువురు ప్రముఖులు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# రైతులు నాణ్యమైన విత్తనాలను వాడాలి



**ప్రజాపక్షం/మునుగోడు** :పత్తి పంట వేసే రైతులు ప్రభుత్వం గుర్తింపు పొందిన నాణ్యమైన పేరు గల విత్తనాలను వాడాలని మండల వ్యవసాయ అధికారి పద్మజ అన్నారు.గురువారం మండల కేంద్రంలో పలు ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ. రైతులు వ్యవసాయ శాఖ ద్వారా జారీ చేయబడిన లైసెన్స్ గల డీలర్ల వద్ద మాత్రమే విత్తనా లను కొనుగోలు చేయాలని అన్నారు.విప్పి(లూజు) సంచులు,పగిలిన ప్యాకెట్లులు,డబ్బాల విత్త నాలు,గడువు ముగిసిన విత్తనాలను కొనుగోలు చేసి మోసపోవద్దని అన్నారు. ఈ ప్రాంతంలో అధిక దిగు బడి వచ్చే మంచి పేరు గల విత్తనాలనే ఎంచుకోవా లని కోరారు.రైతులు ఆశలను అదునుగా చేసుకొని గ్రామాలలో తిరుగుతూ, ఎలాంటి లైసెన్స్ లేకుండా రైతులకు బిల్స్ ఇవ్వకుండా ఎవరైనా విత్తనాలను రైతులకు అమ్మాలని చూస్తే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు.

# వ్యవసాయ కార్మికులకు కనీస వేతన జీవో అమలు చేయాలి




**ప్రజాపక్షం/నకిరేకల్:** వ్యవసాయ కార్మికులకు కనీస వేతన జీవోను సవరించి తక్షణమే అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య ప్రభుత్వాన్ని కోరారు.గురువారం పట్టణంలోని గుడిపాటి ఫంక్షన్ హాల్‌లో ఆసంఘం మండల 7వ మహాసభ నిర్వహిం చారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగు తున్న ధరలకు అనుగుణంగా ప్రతి రెండేళ్లకు వేత నాలు సవరించి, రెవెన్యూ సదస్సుల ద్వారా రోజుకు రూ.800 కనీస వేతనం అమలు చేయాల్సి ఉన్నప్ప టికీ 2012 నుంచి ఇప్పటివరకు అమలు కాలేదని విమర్శించారు.

**మండల నూతనకమిటీ ఎన్నిక** : 17 మందితో నూతన మండల కమిటీ ఎన్నిక అధ్యక్షులుగా సాకుంట్ల నరసింహ,ఉపాధ్యక్షులుగా బండమీది ఎల్లయ్య,దార పద్మ,గోనే సురేందర్, ప్రధాన కార్యద ర్శిగా మర్రి వెంకటయ్య, సహాయ కార్యదర్శిగా మర్రి బక్కయ్య,లగిసెట్టి శ్రీనివాసు,తీగల జంగయ్య ఏకగ్రీ వంగా ఎన్నికయ్యారు.

# లింగమంతుల జాతర ఘనంగా నిర్వహించాలి

**ప్రజాపక్షం/నకిరేకల్ :** మండలంలోని నెల్లిబండ గ్రామంలోని శ్రీ లింగమంతుల స్వామి దేవస్థానం జాతరను ఘనంగా నిర్వహించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే వేముల వీరేశం సూచించారు. గురు వారం దేవస్థానంలో నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవస్థానం అభి వృద్ధి,భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనలో సమి ష్టిగా కృషి చేయాలని కోరారు.జాతర నిర్వహణలో సమన్వయం పాటించి భక్తులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని నూతన కమిటీకి సూచిం చారు.చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన యానాల యాదగిరి రెడ్డికి,ధర్మకర్తలకు అభినందనలు తెలి పారు.ఈకార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత,మున్సిపాలిటీ చైర్మన్ చెవుగోని రజిత శ్రీనివాస్,సర్పంచ్ ఆడెపు రాఘవులు,ఆలయ చైర్మన్ యానాల యాదగిరి రెడ్డి, ధర్మకర్తలు గుడుగుంట్ల శివశంకర్ గౌడ్,ఆడెపు సతీష్,బుడిగె శైలజ,వీరబో యిన అబ్బయ్య యాదవ్,నాయకులు యానాల శేఖర్ రెడ్డి,ఫన్నాల రాఘవరెడ్డి,లింగాల వెంకన్న తది తరులు పాల్గొన్నారు.

**28న నెల్లిబండ జాతర హక్కుల బహిరంగ వేలం**

మండలంలోని నెల్లిబండ శ్రీలింగమంతుల స్వామి దేవస్థాన జాతర విక్రయ హక్కుల బహిరంగ వేలం ఈనెల 28న ఉదయం 9:30 గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో దేవాదాయ శాఖ అధి కారుల సమక్షంలో నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ యానాల యాదగిరి తెలిపారు.మే నెల 3 నుంచి 8 వరకు జరిగే జాతర సందర్భంగా కొబ్బరికాయలు, పూజా సామాగ్రి,తలనీలాలు, తైబ జార్, లడ్డూ, మిఠాయి ప్రసాదాల విక్రయ హక్కు లకు వేలం నిర్వహించనున్నారు. ఆసక్తి గల వారు నిబంధనల ప్రకారం పాల్గొనాలని సూచించారు.

## చింతలపాలెం లైన్‌మెన్‌గా శ్రీనివాస్

**ప్రజాపక్షం/చింతలపాలెం :** మండల కేంద్రంలో అసిస్టెంట్ లైన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న బి. శ్రీనివాస్ నాయక్ లైన్‌మెన్‌గా పదోన్నతి పొందారు. ఆయనను ఇంచార్జి లైన్‌మెన్‌గా అదే మండలంలోని అదే గ్రామంలో నియమిస్తూ సంబంధిత అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. అదే గ్రామంలో పోస్టింగ్ ఇవ్వడం పట్ల స్థానికులు, తోటి సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## యూరియా యాప్‌ను రద్దు చేయాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తీసుకొచ్చిన యూరియా యాప్‌ను రైతుల ప్రయోజనాల దృష్ట్యా వెంటనే రద్దు చేయాలని రైతు బంధు సమితి జిల్లా మాజీ అధ్య క్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి కోరారు. ఈ మేరకు రాష్ట్ర హైకో ర్టులో పిల్ దాఖలు చేసినట్లు తెలిపారు. దీంతో విచారణ చేపట్టిన కోర్టు రెండు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభు త్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఈ సందర్భంగా చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా యాప్ ద్వారా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అనేక మంది రైతులు నిరక్ష్యరాస్యులని వారికి స్మార్ట్ ఫోన్లు వాడడం రాదని, అదేవిధంగా కొద్దిమంది రైతుల వద్ద ఫోన్లు ఉన్నా యాప్ డౌన్‌లోడ్ చేసుకోని యూరియా బుక్ చేసుకునే పరిజ్ఞానం లేదన్నారు. దీంతో రైతులు యూరియా కోసం అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. రైతులు చేసేదేమి లేక బ్లాక్ మార్కెట్‌ను ఆశ్రయించాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. వెంటనే ప్రభుత్వం యూరియాను యాప్‌ను రద్దు చేసి రైతులకు నేరుగా యూరియా అందించాలన్నారు. ఆయన వెంట ఆంగోతు హాతీరాంనాయక్, మట్టపల్లి సైదులు, వేణుగోపాల్ రావు, పులి జగదీష్, హమీద్ షేక్ తదితరులు ఉన్నారు.

## తాగునీటి సమస్యను పరిష్కరించాలి



**ప్రజాపక్షం/తుర్కపల్లి** : మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి,పంచాయతీ కార్యదర్శి బాల్ నరసింహ కు వినతి పత్రం అందచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో6,8 వార్డులలో మంచినీటి సమస్య చాలా తీవ్రంగా ఉందని,గత ఆరు నెలల నుండి మంచినీరు రాక వార్డు ప్రజలు ఈ వేసవికాలంలో చాలా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే సమస్య పరిషరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్, మండల కమిటీ సభ్యులు దార్ల దుర్గయ్య, గ్రామ శాఖ కార్యదర్శి మంత్రి నరసింహ పాల్గొన్నారు.

## కార్మిక సంఘం జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/రామన్నపేట** : నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట గడ్డ,అనేక భూమి, కూలీ ఉద్యమాలు నడిచిన రామన్నపేట మండల కేంద్రంలో మే 18,19 తేదీలలో నిర్వహిస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు. గురువారం రామన్నపేట మండల కేంద్రంలోని వ్యవసాయ కార్మికుల కూలీ వాడలో మహాసభల ప్రచారం నిమిత్తం ముద్రించిన 'కరపత్రం'ను సంఘం నాయకత్వం మరియు వ్యవసా య కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు మేడి ముకుందం, కార్యదర్శి కందుల హనుమంతు ఉన్నారు.

## పేద కుటుంబాలకు అండగా ఉంటాం



**ప్రజాపక్షం/చివ్వెంల :** నిరుపేద కుటుంబాలకు తాము ఎల్లప్పుడు అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గాయం ఉదయశ్రీ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని బి.చందుపట్ల గ్రామంలో ఇల్లు కట్టుకునే స్తోమత లేని నిరుపేద కుటుంబాలకు చెందిన గుద్దేటి రాములు, మెల్నాటి శాంతమ్మల ఇంటి నిర్మాణాల కోసం ఆయన స్వంత ఖర్చులతో ముగ్గుపోసి శంఖుస్థాపన చేశారు.



## సాయిమందిరంలో విశేష పూజలు

**ప్రజాపక్షం/కోదాడ రూరల్ :** మండలంలోని నల్లబండగూడెం గ్రామంలోని శ్రీషిర్డి సాయిబాబా మందిరంలో గురువారం సందర్భంగా విశేషపూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. కోదాడ పట్టణానికి చెందిన నర్రా విశ్వేశ్వరరావు కరుణ కూతురు ప్రసాద్ కృష్ణవేణి, హిరణ్య, కార్తీక సహకారంతో భక్తులకు అన్న ప్రసాదం అందజేశారు. ఆలయ చైర్మన్ నల్లపాటి నరసింహారావు, అర్చకుడు సాయిశర్మ, భక్తులు పాల్గొన్నారు.

## ప్రైవేట్‌కు దీటుగా సర్కారు బడులు



**ప్రజాపక్షం/నకిరేకల్ :** ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధిచెందుతున్నాయని,తల్లిదండ్రులు తమ పిల్లలను సర్కారు బడుల్లో చేర్పించాలని నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ కోరారు.గురువారం నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని బాబా సాహెబ్ గూడెం ఎంపీపీఎస్ పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు.విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మండల విద్యాధికారి మేక నాగయ్య,నాయకులు పన్నాల రాఘవ రెడ్డి,లింగాల వెంకన్న ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జిఎస్ఆర్ కన్వెన్షన్ హాల్ ప్రారంభం

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండలం దాసిరెడ్డిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన జీఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌ను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి సదుపాయాలు ఏర్పడటం అభివృద్ధికి సంకేతమని తెలిపారు. వివాహాలు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించేందుకు స్థానిక ప్రజలకు ఈ కన్వెన్షన్ హాల్ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ అభినందనీయం

**ప్రజాపక్షం/మోటకొండూరు :** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభను కనబరుస్తూ గురుకుల పాఠశాలల ప్రవేశ పరీక్షలో సీట్లు సాధించడం అభినందనీయమని చామపూర్ గ్రామ సర్పంచ్ వాకిటి లింగారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని చామపూర్ ప్రాథమిక పాఠశాలలో సీట్లు సాధించిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఏడాది పాఠశాల నుండి 10 మంది విద్యార్థులు గురుకుల పాఠశాలలకు ఎంపికయ్యారు. వీరికి సర్పంచ్ శాలువాలు కప్పి, స్వీట్లు పంపిణీ చేసి అభినందించారు. 3, 4, 5వ తరగతుల్లో అత్యుత్తమంగా ఎ గ్రేడ్ సాధించిన విద్యార్థులకు డిక్షనరీలను బహుమతులుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు



బోనాల రమేష్, పాఠశాల కమిటీ చైర్మన్ బండారి జయమ్మ, గ్రామ కార్యదర్శి అవనిత, ఉప సర్పంచ్ తిరుమల్, వార్డు సభ్యులు కొమురయ్య, పరమేశ్వరి, ఉపాధ్యాయులు ఎం.నాగరాజు, ఎ.మణెమ్మతో పాటు తల్లిదండ్రులు శ్రీలత, రాములు, లత, నవనీత, గణేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నిజాంనగర్ ప్రాథమిక పాఠశాలలో వీడ్కోలు సమావేశం



**ప్రజాపక్షం/డిండి;** టీజీ గురుకుల సెట్ 5వ తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను నిజాం నగర్ సర్పంచ్ వింజమూరి శశికళ శేఖర్, ఉప సర్పంచ్ నల్లవెల్లి వెంకటయ్యలు శాలువాలతో సన్మానించారు. నాలుగో తరగతి చదివి పాఠశాలను వీడుతున్న విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నిజాం నగర్ సర్పంచ్ వింజమూరి శశికళ శేఖర్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైనటువంటి నిజాంనగర్ గ్రామం మండలంలోని అతి చిన్న గ్రామపంచాయతీ అయినప్పటికి విద్యార్థులు ఉపాధ్యాయులు ఫలితాలలో మండలంలోని అగ్రగామి పాఠశాలగా పేరు ప్రతిష్టలు తీసుకొచ్చినటువంటి విద్యార్థులకు ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా వావిల్‌కోల్ ప్రధాన ఉపాధ్యాయులు బాలరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమరేందర్, ఉపాధ్యాయులు రవికుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పనిచేయని ప్రభుత్వ వడ్లు పట్టే యంత్రాలతో రైతుల ఇబ్బందులు

**ప్రజాపక్షం/రామన్నపేట :** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం, లక్ష్మాపురం గ్రామంలోని ఐకెపి ఆధ్వర్యంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో ప్రభుత్వం పంపిణీ చేసిన వడ్లు పట్టే యంత్రం ఉపయోగంలో లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతుల కోసం ప్రభుత్వం పంపిణీ చేసిన వడ్లు పట్టే యంత్రం ఉపయోగంలో లేకపోవడంతో, బయట ప్రైవేటుగా వడ్లు పట్టే యంత్రాలపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది.దీనివల్ల రైతులకు అదనపు ఖర్చులు, సమయ నష్టం కలుగుతోంది. వెంటనే వడ్లు పట్టే యంత్రం వినియోగంలోకి తెచ్చి,ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని రైతులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.తద్వారా రైతులపై అదనపు ఆర్థిక భారం పడకుండా ఉంటుంది. మరోవైపు, యాదాద్రి భువనగిరి పొరుగు జిల్లాలైన నల్గొండ, సూర్యాపేట తదితర



జిల్లాల్లో ఇలా ధాన్యం పట్టే అవసరం లేకుండా వడ్లు ఆరబెట్టి సరైన తేమ శాతం రాగానే వడ్లు తూకం వేసి బస్తాలకు ఎత్తుతారు. ఒక యాదాద్రి భువనగిరి జిల్లాలోనే ఈ నిబంధన ఎందుకు అని జిల్లాలోని రైతులు ప్రశ్నిస్తున్నారు. అధికారులు ఈ విషయంపై సరైన నిర్ణయం తీసుకుని ధాన్యం కొనుగోళ్ళు వేగవంతం చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## రామన్నపేటలో జోరుగా మట్టి దందా?

### పట్టించుకోని అధికారులు

**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండల వ్యాప్తంగా సుమారుగా రోజు 50 నుంచి 100 ట్రిప్పర్లు మట్టి దందా చేస్తున్నాయి. చోటా మోట లీడర్లు కొంతమంది స్థానిక అధికారుల పేరు వాడుకొని స్థానిక ప్రజా ప్రతినిధుల పేరు వాడుకొని వారి పబ్బం గడుపుతున్నారు.వాస్తవానికి ఒకచోట గుట్ట నుంచి మట్టి తోవాలి అంటే తప్పకుండా రెవెన్యూ అధికారుల పర్మిషన్. ఆ వెహికల్ స్థానిక మండలంలో తిరుగుతుంది అంటే పొల్యూషన్ అధికారుల పర్మిషన్ ఆర్టిఏ అధికారుల పర్మిషన్ ఉండాలి. అంతా నా ఇష్టం నేనే రాజు నేనే మంత్రి అని ట్రిప్పర్ల ఓనర్లు డ్రైవర్లు అధికారులను వారి గుప్పెట్లో పెట్టుకొని నేను పలాని వ్యక్తి మనిషిని వారి పేరు వాడుకొని బదనం చేస్తున్నారు తప్ప ఆ వ్యక్తికి ఎలాంటి సంబంధం ఇక్కడ లేదు. కోసమరుపు ఏమనగా దున్నపోతు దూడ పెట్టింది అనగా దానిని దొడ్లో కట్టేయి అన్నట్టుగా ఇక్కడ లీడర్ల పనితీరు అధికారుల పరిస్థితి ఉండడం చాలా గొప్ప విషయం. నేటికైనా చోటమోట లీడర్లు స్థానిక అధికారులు కండ్లు తెరిచి ప్రభుత్వ పెద్దలను



బదనం చేయకుండా పర్మిషన్ ఉంటేనే వెహికల్స్ నడపాలని రామన్నపేట మండల ప్రజలు కోరుతున్నారు. రామన్నపేట మండల రెవెన్యూ ఆదాయం ఒక్క లారీకి సుమారుగా 500 నుంచి 1000 నష్టపోతుంది ప్రతిరోజు 50 నుంచి 100 వెహికల్స్ నడవడం ద్వారా రోజు 5000 నుంచి 50 వేల వరకు రెవిన్యూ ఆదాయం నష్టం వస్తుందని నేటికైనా అధికారులు కళ్ళు తెరవాలని రామన్నపేట మండల ప్రజలు కోరుతున్నారు.



## తల్లీబిడ్డల ఆరోగ్యమే దేశ భవిష్యత్తుకు పునాది

**ప్రజాపక్షం/చండూరు:** తల్లీబిడ్డల ఆరోగ్యమే దేశ భవిష్యత్తుకు పునాదిగా నిలుస్తుందని పుల్లెంల సర్పంచ్ ముక్కాంల వెంకన్న అన్నారు. గురువారం పుల్లెంల గ్రామ పంచాయితీలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడతో పాటు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ ముక్కాంల వెంకన్న ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. అంగన్వాడీ కేంద్రాలలో టీచర్లు, ఆయాలు అందిస్తున్న సేవలను సర్పంచ్ ముక్కాంల వెంకన్న అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సిహెచ్ ఊషయ్య, వార్డు సభ్యులు శివరాత్రి శ్రీను, అంగన్వాడీ టీచర్లు పి.ధనలక్ష్మి, ఎ.లక్ష్మమ్మ, .బి. ధనలక్ష్మి, ఆశా సిహెచ్ మరియమ్మ, తల్లులు, గర్భిణీలు,బాలింతలు తదిలరులు పాల్గొన్నారు.

### ప్రతీ ఒక్కరూ పోషకాహారం తీసుకోవాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రతి ఒక్కరు నిత్యం పోషకాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని సూపర్‌వైజర్ హేమదేవి అన్నారు. పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని యాద్గార్‌పల్లి అంగన్‌వాడి కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె స్థానిక సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు భాగ్య, సైదమ్మ, లక్ష్మి, సత్యలక్ష్మి, నాగమ్మ, ఉమా పాల్గొన్నారు.

### కిశోర బాలికలు పౌష్టికాహారం తీసుకోవాలి

**ప్రజాపక్షం/నకిరేకల్:** కిశోర బాలికలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా శారీరక, మానసిక దృఢత్వం సాధ్యమవుతుందని సెక్టార్ సూపర్వైజర్ భవాని తెలిపారు. గురువారం నకిరేకల్ మండలం ఓగోడు సెక్టార్ పరిధిలోని తాటికల్లు హైస్కూల్లో పోషణ పక్షోత్సవాల సందర్భంగా కిశోర బాలికలు,గర్భిణీలు, బాలింతలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంఈఓ మేక నాగయ్య విద్య ప్రాముఖ్యతపై మాట్లాడారు.గ్రామ కార్యదర్శి రవీంద్రాచారి,పల్లె డాక్టర్, ఏఎన్ఎం,ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు,గర్భిణీలు,బాలింతలు,విద్యార్థినులు పాల్గొన్నారు.

### పోషణ పక్షం ముగింపు

**ప్రజాపక్షం/చింతలపాలెం :** మండలంలో పోషణ పక్షం ముగింపు కార్యక్రమాలలో భాగంగా మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీలో పోషకాహార ప్రాముఖ్యతను, పోషకాహార లోపం వల్ల తలెత్తే సమస్యల గురించి క్షేత్రస్థాయిలో నిర్వహించిన కార్యక్రమాలను మండల అధికారుల సమక్షంలో వివరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రామకృష్ణారెడ్డి, ఎంపిడిఓ రామచందర్ రావు, ఎంపిఓ భూపాల్ రెడ్డి, సర్పంచ్ రామకోటిరెడ్డి, గ్రామ పంచాయితీ కార్యదర్శి నాగుల్‌మీరా, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు సరిత, వీణ, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండల కేంద్రంలో గురువారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాలేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పిసి గోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను నిలిపివేస్తూ కెసిఆర్ హరీష్ రావు పై ఎలాంటి చర్యలు తీసుకోవడానికి వీలులేదని తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిది అని తెలియజేస్తూ కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ ఎంపీపీ నీల దయాకర్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు, పల్లివాడ, ఎల్లంకి సర్పంచులు కంభంపాటి శ్రీనివాస్, ఇడం శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పట్టుదలకు మారుపేరు భగీరథ మహర్షి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** పట్టుదలకు మారుపేరు భగీరథ మహర్షి అని జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరం లోభగీరథ మహర్షి జయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కఠోర దీక్ష, పట్టుదలతో గంగను దివి నుండి భువికి తీసుకువచ్చి ప్రపంచాన్ని సస్యశ్యామలం చేసిన మహనీయుడని అన్నారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, భవితరాలకు ఆ స్ఫూర్తిని అందించాల్సిన అవసరం ఉందన్నారు.సబ్బండ వర్గాల ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు చేరవేయడం ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ అన్నారు. పనిలో అవరోధాలు వచ్చినా వాటిని ధైర్యంగా ఎదుర్కొని కృషి చేస్తే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని భగీరథ మహర్షిని ఉదాహరణగా చెబుతారని అన్నారు.అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో సగర సంంఘు తరపున పని కల్పిస్తామన్నారు.ప్రజా పాలప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. గృహజ్యోతి, మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇల్లు,పెన్షన్,రేషన్ బియ్యం వంటి సంక్షేమ పథకాలు. సగరం సంఘంలోఅర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా చూస్తామన్నారు. అర్హులైన సగరులు పథకాల కోసం ప్రజావాణిలో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్,స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై.అశోక్ రెడ్డి,గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్,కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్, ,సమాచార శాఖ సహాయ సంచాలకులు యు.వెంకటేశ్వర్లు సగర,బీసీ వెల్ఫేర్ అధికారి సంజీవయ్య,సగరం సంఘం అధ్యక్షులు రవికుమార్ సగర, రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్లెట్ల మారయ్య పాల్గొన్నారు.




# ఎస్ఐఆర్ ప్రత్యేక ఇంటెన్స్ మ్యాపింగ్ వేగవంతం చేయాలి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** స్పెషల్ ఇంటెన్స్,ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ లోని ఉదయాదిత్య భవనంలో ఏఈఆర్వోలు,తహసీల్దార్లు, బీఎల్వోలుతో నిర్వహించిన సమీక్ష సమావేశంలోపాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో వెనుకబడిన బీఎల్వోలు తక్షణమే పనులను వేగవంతం చేయాలని సూచించారు.ఇప్పటికే 50 శాతం మ్యాపింగ్ పూర్తి చేసిన వారు మిగతా పనిని త్వరగా పూర్తి చేయాలని అన్నారు.ఇంటి ఇంటికీ తిరిగి హౌస్ టు హౌస్ సర్వే నిర్వహించి మ్యాపింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో సమావేశాలు నిర్వహించి గ్రామస్తుల సహకారంతో ఫోటో మ్యాపింగ్ చేపట్టాలని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో వార్డు వారీగా సమావేశాలు ఏర్పాటు చేసి మ్యాపింగ్ పూర్తి చేయాలని సూచించారు.డూప్లికేట్ ఓట్లు,డబుల్ ఓట్లు ఉన్నట్లయితే వెంటనే ఫారం7 ద్వారా తొలగింపులు చేపట్టాలని స్పష్టం చేశారు.మ్యాపింగ్ పూర్తి చేసిన వారు ఇతరులకు మార్గదర్శకత్వం అందించాలని తెలిపారు.30 శాతం వరకు పూర్తి చేసిన వారు ఏప్రిల్ 27లోపు కనీసం 50 శాతం పూర్తి చేయాలని కలెక్టర్ గడువు నిర్దేశించారు.నిర్లక్ష్యం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె శ్రీనివాస్ స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై అశోక్ రెడ్డి. ఏ ఈ ఆర్ ఓ లు తహసిల్దార్లు బి ఎల్ ఓ లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించి సమ్మెను ఆపాలి

**ప్రజాపక్షం/నల్లగొండ:** రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ జేఏసీ నాయకత్వాన్ని వెంటనే చర్చలకు పిలిచి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు,ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ రెండు రోజులుగా ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం చర్చలకు పిలవకపోవడం విచారకరమని అన్నారు. గత ప్రభుత్వ కాలంలో సమ్మె సందర్భంగా పలువురు కార్మికులు ప్రాణాలు కోల్పోయారని, అలాంటి పరిస్థితి మళ్లీ రాకుండా ప్రభుత్వం జాగ్రత్త పడాలని సూచించారు.ఆర్టీసీ కార్మికులు సమ్మెలో ఉండటంతో ప్రజలకు విద్య,వైద్యం,ఉపాధి వంటి అవసరాలు ఇబ్బందికరంగా మారుతున్నాయని తెలిపారు. కండక్టర్లు, డ్రైవర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని,మహాలక్ష్మిమహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీకి రావాల్సిన రూ.3000 కోట్లు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

# క్యాన్సర్ పెరుగుదలకు ముందస్తు పరీక్షలు కీలకం




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ధూమపానం చేయని వారిలో కూడా ఊపిరితిత్తుల క్యాన్సర్ కేసులు పెరుగుతుండటం,వంశపారంపర్య క్యాన్సర్లు అధికమవడం ఆందోళన కలిగిస్తున్నాయని సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ హరీష్ కాంచర్ల తెలిపారు. గురువారం నల్లగొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీవనశైలి మార్పులు, పర్యావరణ కారణాల వల్ల జన్యు ఉత్పరివర్తనలు పెరుగుతున్నాయని చెప్పారు. ఎన్‌జీఎస్, పీసీఆర్ వంటి ఆధునిక పరీక్షలు,లిక్విడ్ బయాప్సీ ద్వారా క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించవచ్చని తెలిపారు.టార్గెటెడ్ థెరపీ, ఇమ్యునోథెరపీ వంటి చికిత్సలు మనుగడ రేటును,జీవన నాణ్యతను మెరుగుపరుస్తున్నాయని అన్నారు. లక్షణాలు రాకముందే స్క్రీనింగ్ చేయించుకోవడం ద్వారా మంచి ఫలితాలు సాధ్యమవుతాయని సూచించారు.క్యాన్సర్ కుటుంబ చరిత్ర ఉన్నవారు జన్యు సలహా తీసుకుని సకాలంలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో సీనియర్ ఎగ్జిక్యూటివ్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.


# ఇంటర్న్‌షిప్‌లతో విషయపరిజ్ఞానం..

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ఇంటర్న్‌షిప్ ల ద్వారా ప్రత్యక్ష అనుభవము విషయ పరిజ్ఞానానికి సాధ్యమవుతుందని ఇండస్ట్రీ ఇన్స్టిట్యూట్ కనెక్ట్ డైరెక్టర్ డాక్టర్ సురేష్ రెడ్డి అన్నారు.గురువారం ఎంజియూ ఇంజనీరింగ్ సిఎస్సి విభాగం విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌పై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ ప్రోగ్రాం పై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఇంటర్ షిప్ ద్వారా అకాడమిక్ అంశాలకు అదనపు విలు వ జోడించడమే కాక మెరుగైన అవకాశాలను అందిపుచ్చుకోవడానికి మార్గం సులభతరం అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య రేఖ,విభాగ అధిపతిడాక్టర్ ఎం జయంతి,జ్యోతి,రాజేశ్వరి తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ కార్మికుల సమ్మెకు బిఆర్ఎస్ మద్దతు

**ప్రజాపక్షం/నల్లగొండ(నార్కట్‌పల్లి):** ఆర్టీసీ రక్షణ,కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఆర్టీసీ కార్మికుల సమ్మెకు నార్కట్‌పల్లి బస్ డిపో వద్ద బీఆర్ఎస్ పార్టీ మద్దతు తెలిపింది.నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గురువారం డిపోను సందర్శించి సమ్మె చేస్తున్న కార్మికులకు సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా ఆర్టీసీ కార్మికులతో కలిసి సమ్మెలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ తరపున పూర్తి మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు.కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.అధికార దాహంతో,అబద్ధపు హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఆర్టీసీ రక్షణ, కార్మికుల సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఆర్టీసీ సంస్థను బలోపేతం చేయడంతో పాటు ఉద్యోగుల హక్కులను పరిరక్షించాలని,కార్మికులపై ఒత్తిడి కాకుండా వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి సమ్మెను పరిష్కరించే దిశగా ముందుకు రావాలని సూచించారు. ఆర్టీసీ కార్మికుల పోరాటం న్యాయమైనదేనని,ప్రజా రవాణా వ్యవస్థను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,ఆర్టీసీ కార్మిక సంఘాల ప్రతినిధులు,స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ శ్రేణులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# బైండ్ ఓవర్ నిబంధనలు అతిక్రమించిన వ్యక్తికి రూ.1 లక్ష జరిమానా

**ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్:** మండలంలోని యల్లాపురం గ్రామానికి చెందిన ఈరబోయిన రాజు పై బైండ్ ఓవర్ నిబంధనలు అతిక్రమించినందుకు రూ.1లక్ష నగదు జరిమానా విధించారు.మహిళా వేధింపుల కేసులో నేరస్తుడిగా ఉన్న ఈరబోయిన రాజు భవిష్యత్తులో ఎలాంటి కేసుల్లోనూ ప్రమేయం లేకుండా సంవత్సరం పాటు మంచి ప్రవర్తనతో ఉండాలని తిరుమలగిరి సాగర్ ఎస్ఐ వీరశేఖర్ లేఖ మేరకు తహశీల్దార్ అనిల్ కుమార్ బైండ్ ఓవర్ చర్యలు చేపట్టారు.బైండ్ ఓవర్ నిబంధనలు అమలులో ఉన్న ఏడాది వ్యవధిలోపే ఈరబోయిన రాజు మరో కేసులో ఇన్‌వాల్వ్ కావడంతో,నిబంధనలను అతిక్రమించినట్లుగా గుర్తించారు.దీంతో తహశీల్దార్ అనిల్ కుమార్ అతనికి రూ.1లక్ష నగదు జరిమానా చెల్లించాల్సిందిగా,లేకపోతే సంవత్సరం పాటు జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని వారెంట్ జారీ చేశారు.దీనికి అనుగుణంగా నిందితుడు రాజు గురువారం ఎస్ఐ వీరశేఖర్, తహశీల్దార్ అనిల్ కుమార్ సమక్షంలో రూ.1 లక్ష జరిమానా చెల్లించారు.

